- గురుకుల పోస్టులపై పొన్నం నేతృత్వంలో కమిటీ
- బీజేపీలో చేరిన వాయుసేన మాజీ చీఫ్
- మండి నుంచి బీజేపీ అభ్యర్థిగా కంగనా రనౌత్
- దేశంలో ఏడేండ్ల కనిష్ఠానికి గోధుమ నిల్వలు
- మోదీ '28 పైసల ప్రధాని': ఉదయనిధి స్టాలిన్

..లోపలి పేజీల్లో

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

హోలీ శుభాకాంక్షలు

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 25.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 290 ‖ వెల (Price) రూ.6.50

సోమవారం, సూర్యోదయం: 6-16, సూర్యాస్తమయం: 6-28. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం తిథి: పౌర్ణమి పగలు 12-30 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి ఉదయం 10-37 వరకు, తదుపరి హస్త. వర్జ్యం: రాత్రి 8-04 నుంచి రాత్రి 9-51 వరకు. రాహుకాలం: ఉదయం 7-48 నుంచి ఉదయం 9-19 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-46 నుంచి పగలు 1-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ప్రకృతి పండుగ హోలీ

తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు › 2

## • పట్నంలో ఉప్పరిపనికి పోవడ్డదేమో?

*సీఎం రేవంత్‌రెడ్డి గేట్లు ఎత్తి ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడం కాదు. రైతుల కోసం ప్రాజెక్టుల గేట్లు ఎత్తి సాగునీరు అందించాలి. నేతల ఇండ్లకు వెళ్లి పార్టీలోకి ఆహ్వానించడం కాదు. పంటనష్టంతో అల్లాడుతున్న రైతులను ఓదార్చి, పరిహారం అందించాలి.*

*- హరీశ్‌రావు*

**హరీశ్‌రావు: ఎంత పొలం నాటు పెట్టినవ్?**
రైతు సుమలత: మాకున్న ఎకరం పొలం నాటు పెట్టినం. ఉన్నకాడికి ఎండిపోయింది. బోర్లు ఏస్తే పడలే. పైసల్ దండుగైనయ్. తిండి గింజల కరువొచ్చింది.

**హరీశ్: మరి తాగునీళ్లన్నా వస్తున్నయా?**
సుమలత: అవిగూడ వస్తలేవు. ఇదివరకు ఫుల్లుగా వచ్చేవి. ఎప్పుడు తిప్పినా నల్లపోసేది. ఇప్పుడు గోలెం నిండుతలేదు.

**హరీశ్‌రావు: భగీరథ నీళ్లు వస్తలేవా?**
సుమలత: అవే నీళ్లు గిన్నన్ని వస్తున్నయ్. ఎనుకటి కరువు మళ్లా వచ్చింది. బిందెలతోని తెద్దామన్నా బోర్లు పోస్తలేవు. ఈ సర్కారు మాట నిలబెట్టుకోలే. ప్రజలు రేవంత్‌రెడ్డి మాయమాటలకు మోసపోయిండ్రు. ఇగ కరువు కాలమే. మళ్లా పట్నంల ఉప్పరిపనికి పోవాల్సిందేనిని తండా జనం అనుకుంటుండ్రు.



జనగామ జిల్లా చింతబాయి తండాలో రైతులతో మాట్లాడుతున్న హరీశ్. చిత్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి తదితరులు

# బక్క రైతును బలిపెడ్తరా?

## కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 180 మంది రైతుల ఆత్మహత్య: హరీశ్

- 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినయ్
- రాళ్లవానతో మరో లక్ష ఎకరాల్లో పంట నష్టం
- ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి
- రైతుల కండ్లలో కన్నీళ్లు చూడాల్సి వస్తున్నది
- ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే
- రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి హరీశ్ ధ్వజం
- దేవరుప్పులలో ఎండిన పంటపొలాల పరిశీలన
- పాల్గొన్న కడియం ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్

దేవరుప్పుల, మార్చి 24: కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండుతుంటే కడుపు తరుక్కుపోతున్నదని అన్నారు. ఆదివారం మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండా, చింతబాయి తండా, పచ్చర్లబాయి తండాల్లో ఎండిన వరి పొలాలను హరీశ్‌రావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొన్నారు. కన్నీరుమున్నీరైన రైతులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'ఈ కాంగ్రెస్ పాలనలో రైతుల కండ్లలో కన్నీళ్లు చూడాల్సిన దుస్థితి వచ్చింది. పదేండ్లుగా కేసీఆర్ సర్కారును నమ్ముకుని › 2వ పేజీలో

### ఎండిన పంటకు మొండిచెయ్యి!

- అకాల వర్షాలతోనే నష్టపోయిన పంటలకు పరిహారం
- సాగు నీళ్లు లేక పంటలు ఎండితే నష్టం కిందికి రాదా?
- పెట్టుబడి నష్టం పట్టదా?.. సర్కారు తీరుపై రైతుల ఆగ్రహం
- వడగండ్ల వాన కన్నా కరువుకాటుతోనే ఎక్కువ పంటనష్టం
- నష్టపోయిన ప్రతి ఎకరాకు పరిహారం ఇవ్వాలని డిమాండ్

› 2

## తప్పుడు కథనాలపై క్రిమినల్ కేసులు

### కొన్ని యూట్యూబ్ చానళ్లలో అసత్య వార్తలు



- డబ్బులకు ఆశపడి ఫేక్ న్యూస్‌ల ప్రచారం
- థంబ్‌నెయిల్స్ పెడుతూ ప్రజలను తప్పుదోవ
- నాతోపాటు పార్టీనీ దెబ్బతీయాలన్న కుట్ర
- దుర్మార్గపు ధోరణిపై చర్యలు ప్రారంభించాం
- బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

*ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ చానళ్లు చేస్తున్న దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటాం. వాటిని నిషేధించాలని యూట్యూబ్‌కు అధికారికంగా ఫిర్యాదు చేస్తాం. గతంలో మాపై అవాస్తవాలను ప్రచారం చేసిన మీడియా సంస్థలపై ఇప్పటికే చర్యలు ప్రారంభించాం. ఇకనైనా కుట్రపూరిత ధోరణిని మార్చుకోకపోతే గుణపాఠం తప్పదు.*

*- కేటీఆర్*

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ చానళ్లు కొన్ని ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి చానళ్లపైన పరువునష్టం దావాలతోపాటు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నందుకు క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. వాటిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా థంబ్‌నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయని › 2వ పేజీలో

## రాజకీయ కక్షతోనే ఫోర్జరీ కేసు

- 2016లోనే భూమి కొనుగోలు చేశాను
- స్థలంపై 32 ఏండ్లుగా వివాదం లేదు
- ఎన్నికల అఫిడవిట్‌లోనూ చూపించా
- పబ్లిక్ డొమైన్‌లో స్థలం వివరాలున్నయ్
- వివరణ అడగకుండానే కేసు నమోదు
- ఎలాంటి న్యాయ విచారణకైనా సిద్ధం
- మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ స్పష్టీకరణ



› 3

*2016లో నేను కొనుగోలు చేసిన 904 గజాల స్థలం గురించి నామినేషన్ పత్రాల్లోనూ వెల్లడించాను. ఆ స్థలంపై జీహెచ్‌ఎంసీకి ఆస్తిపన్ను కడుతున్నాను. ఇందులో గోప్యతేం లేదు. ఎవరైనా చెక్ చేసుకోవచ్చు.*

*- సంతోష్‌కుమార్*




### హైకోర్టు కోసం.. బయోడైవర్సిటీ బలి

- విద్యార్థుల నిరసన బేఖాతరు
- 'కోడ్'లోనూ ఆగని పనులు
- యంత్రాలతో చెట్ల కూల్చివేత
- ఉద్యమిస్తున్న విద్యార్థులకు పోలీసుల బెదిరింపులు
- నేడు పనుల అడ్డగింతకు ప్రజాసంఘాల పిలుపు › 3

### ఒకే రాష్ట్రం.. వేర్వేరు అడ్మిషన్లు

- స్కూల్ అడ్మిషన్ల వయసు విషయంలో గందరగోళం
- 'స్టేట్' స్కూళ్లలో ఐదేండ్లు, సీబీఎస్‌ఈలో ఆరేండ్లు
- ఆరేండ్లు నిండితేనే ప్రవేశాలు కల్పించాలన్న కేంద్రం › 2
- పలుమార్లు కేంద్రం లేఖలు రాసినా స్పందించని రాష్ట్రం




### బ్రెయిన్ ట్వీట్!

- మెదడులోని చిప్ సాయంతో ట్వీట్ చేసిన పక్షవాత రోగి
- న్యూరాలింక్ ప్రయోగాల్లో మరో ముందడుగు › 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 54 | 118 | 203 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 140 | 231 |

Conditions Apply

Issued in the interest of consumers




ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన గచ్చిబౌలిలోని శిల్ప లేఅవుట్ ఎక్స్‌రోడ్

## మరో ఐదు రోజులు భగభగలు

- దేశంలో తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక ఉష్ణోగ్రతల నమోదు
- రెండు జిల్లాల్లో 41 డిగ్రీలు, 21 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా
- 5 రోజుల్లో 3 డిగ్రీలు పెరగొచ్చు
- భారత వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రికార్డుస్థాయిలో ఎండలు మండుతున్నాయి. అత్యధికంగా నల్లగొండ జిల్లా బుగ్గబావిగూడ, నిర్మల్ జిల్లాల్లో 41 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 21 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా, మిగతా జిల్లాల్లో 39 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాబోయే ఐదు రోజులు రాష్ట్రంలో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నట్టు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. ప్రస్తుతం రికార్డవుతున్న ఉష్ణోగ్రతల కంటే రానున్న ఐదు రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్టు ఐఎండీ తెలిపింది. ఎండలపై ఇప్పటికే అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశామని › 2వ పేజీలో

## కాంగ్రెస్‌లో అసమ్మతి!

- నిన్న నిరంజన్, నేడు వీహెచ్.. రేపు ఇంకెవరో?
- బయటివారికి ఎంపీ టికెట్లు ఇవ్వడంపై ఆగ్రహం
- మరింత ఆజ్యం పోస్తున్న నామినేటెడ్ పోస్టులు
- అప్రమత్తమైన పీసీసీ.. అసమ్మతి గళాలపై ఆంక్షలు

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి 3 నెలలు తిరక్కుండానే ఆ పార్టీలో అసమ్మతి రాగాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. ఇంతకాలం కాంగ్రెస్‌ను నమ్ముకొని ఉన్న నాయకులను పక్కనపెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి లోక్‌సభ ఎన్నికల టికెట్లు కేటాయించడాన్ని తప్పుబడుతూ టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎల్ నిరంజన్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడం ఇప్పటికే కలకలం సృష్టించింది. నిరంజన్ అభిప్రాయంతో తాజాగా కాంగ్రెస్ కురువృద్ధుడు వీ హనుమంతరావు గొంతు కలపడంతో ఆ పార్టీలో నివురుగప్పిన నిప్పులా రాజకుంటున్న అసమ్మతి ఒక్కసారిగా బట్టబయలైంది. మరోవైపు నామినేటెడ్ పోస్టుల చిచ్చు కాంగ్రెస్‌ను మరింత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. దీంతో రాష్ట్రంలో కనీసం 12 లోక్‌సభ సీట్లను గెలుచుకోవాలన్న లక్ష్య సాధనకు పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా సహకరించవేమోనని కాంగ్రెస్ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో దశాబ్దం తర్వాత కాంగ్రెస్‌కు అధికారం దక్కడంతో ఇంతకాలం ఆ పార్టీని నమ్ముకున్న నాయకులంతా తమకు మంచి రోజులు వస్తాయని గంపెడాశతో ఎదురు చూశారు. అసెంబ్లీ › 3వ పేజీలో



## కబళిస్తున్న బ్రెస్ట్ క్యాన్సర్

- తెలంగాణలో అత్యధిక కేసులు నమోదు
- తమిళనాడు, కర్ణాటకలోనూ భారీగానే..
- 2025 కల్లా మరింత పెరగొచ్చు: ఐసీఎంఆర్

న్యూఢిల్లీ, మార్చి 24: మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీలలో రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) తాజా అధ్యయనంలో వెల్లడైంది. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2012-2016 మధ్య ఈ అధ్యయనం జరిగింది. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ బాధితుల సంఖ్య తక్కువగా ఉన్నది. పట్టణ ప్రాంతాల్లో కూర్చొని చేసే పనులు పెరగడం, స్థూలకాయం, ఆలస్యంగా వివాహాలు, శిశు జననాలు, తక్కువగా పిల్లలకు పాలివ్వడం తదితర కారణాల వల్ల రొమ్ము క్యాన్సర్ కేసులు పెరుగుతున్నట్టు గుర్తించారు. తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన మహిళలకు ఆరోగ్య అవగాహన తక్కువగా ఉండటం వల్ల రొమ్ము క్యాన్సర్‌కు సమగ్ర చికిత్సను పొందలేకపోతున్నారు. జాతీయ క్యాన్సర్ నమోదు కార్యక్రమం సమాచారం ఆధారంగా ఈ అధ్యయనం నిర్వహించారు.

*మద్యం పాలసీ కేసులో ఆధారాలు ఉన్నాయని, నిరూపిస్తానని చెప్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. రెండేండ్లుగా వాటిని ఎందుకు బయటపెట్టలేదు? ఈ కేసులో ఆయన భాగస్వామ్యంపై అనుమానాలు కలుగుతున్నాయి. ఈడీ ఆయననూ ప్రశ్నించాలి.*

*- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి*



## కిషన్‌రెడ్డినీ ఈడీ విచారించాలి

- మద్యం పాలసీ కేసులో ఆయననూ ప్రశ్నించాలి
- ఆధారాలుంటే రెండేండ్లుగా ఎందుకివ్వలేదు?
- కేసీఆర్, కేజ్రీవాల్‌ను చూస్తే బీజేపీకి వణుకు › 3
- పార్లమెంటు ఎన్నికలు వస్తున్నాయని అరెస్టులు
- బీజేపీపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపాటు

## రాయితీకి రాం రాం

### టెట్ ఫీజులో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అన్యాయం



- టెట్‌లో మినహాయింపు ఇవ్వని సర్కారు
- ఎప్‌సెట్ సహా అన్ని పరీక్షల్లోనూ అమలు
- సీటెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు కేంద్రం రాయితీ
- 150 నుంచి 300 శాతం మేర ఫీజుల పెంపు
- ప్రభుత్వ తీరుపై భగ్గుమంటున్న విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు నిర్వహించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఫీజులను భారీగా పెంచిన సర్కారు.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే రాయితీని విస్మరించింది. ఆయా వర్గాలకు చెందిన విద్యార్థులపై మోయలేని భారాన్ని మోపింది. రాజ్యాంగసూత్రాలకు విరుద్ధంగా, రిజర్వుడ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించకుండా జనరల్ క్యాటగిరీ విద్యార్థులతో సమానంగా ఒకే తరహా ఫీజులను అమలుచేస్తున్నది. అదే జాతీయంగా నిర్వహిస్తున్న సీటెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు సీబీఎస్‌ఈ ఫీజు రాయితీని అమలు చేస్తున్నది. మన రాష్ట్రంలో ఎప్‌సెట్, ఐసెట్ వంటి ప్రవేశ పరీక్షల్లోనూ ఫీజుల రాయితీని అమలు చేస్తున్నారు. కానీ టెట్‌లో మాత్రం రాయితీ ఇవ్వడం లేదు. దీనిపై ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. ప్రభుత్వ చర్యను తీవ్రంగా › 8వ పేజీలో




భర్త కేజ్రీవాల్‌ను కలిసేందుకు ఈడీ ఆఫీసుకు వచ్చిన సునీత

## 31న మహార్యాలీ

- కేజ్రీవాల్ అరెస్టుపై నిరసనకు విపక్షాల పిలుపు
- రామ్‌లీలా మైదానంలో భారీ సభకు ఏర్పాట్లు
- ఆమ్ ఆద్మీ ఢిల్లీ కన్వీనర్ గోపాల్‌రాయ్ వెల్లడి
- ఈడీ కస్టడీ నుంచే అరవింద్ కేజ్రీవాల్ పాలన
- తొలి ఆదేశాలు ఇచ్చిన ఢిల్లీ ముఖ్యమంత్రి › 7
- నగర నీటి సమస్యపై మంత్రి అతిశీకి సూచనలు